ప్రజాశక్తి

సోమవారం 22 జనవరి 2024

5

విజయనగరం

ఖేలో ఇండియా వాలీబాల్ పోటీలకు ఎర్రయ్య ఎంపిక

బెవర ఎర్రయ్య

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు చెన్నైలో జరిగే అండర్-19 ఖేలో ఇండియా వాలీబాల్ పోటీలకు జిల్లాకు చెందిన బెవర ఎర్రయ్య ఎంపికయ్యాడు. దీంతో ఎర్రయ్యను జిల్లా వాలీబాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గవర సూరిబాబు, కెవిఎఎన్ రాజు, రాష్ట్ర కార్యదర్శి టివి. భగవాన్ దాస్, జిల్లా సంయుక్త కార్యదర్శి కె.కృష్ణంరాజు, కోశాధికారి. సన్యాసినాయుడు అభినందించారు.

విజయనగరంలో రైల్వేస్టేషన్‌లో అంగన్వాడీలను అడ్డుకున్న పోలీసులు

అంగన్వాడీల డిమాండ్లను నెరవేర్చాలని సోమవారం చేపట్టే చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా పోలీసులు నిర్బంధాలకు పాల్పడ్డారు. జిల్లా వ్యాప్తంగా అణచివేత చర్యలకు, నిర్బంధాలకు దిగారు. చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లనీయకుండా పోలీసులు ఆదివారం ఉదయం నుంచీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు నాయకులు, ముఖ్య కార్యకర్తల ఇళ్లకు వెళ్లి, బయటకు రాకుండా హౌస్ అరెస్టు చేశారు. ఎక్కడికక్కడ అరెస్టులకు పాల్పడి, భయభ్రాంతులకు గురిచేశారు.

అంగన్వాడీలపై నిర్బంధం

'చలో విజయవాడ' వెళ్లకుండా అడ్డగింత

జిల్లా వ్యాప్తంగా హౌస్ అరెస్టులు

చీపురుపల్లిలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగమణిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, బొబ్బిలి

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యాన చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 41వ రోజుకు చేరింది. ప్రభుత్వం మొండివైఖరి వీడకపోవడంతో సోమవారం చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. దీంతో అంగన్వాడీలు వేర్వేరు మార్గాల్లో విజయవాడ పయనమయ్యారు. కొంతమంది లగేజీ వ్యాన్లలో వెళ్లగా, మరికొందరు రైళ్లు, ఆర్‌టిసి బస్సుల ద్వారా వెళ్తున్నారు. వీరిని విజయవాడకు వెళ్లనీయకుండా పోలీసులు ముందస్తు అరెస్టులకు పాల్పడ్డారు. విజయనగరంలో సిఐటియు నాయకులు బి.సుధారాణిని హౌస్ అరెస్ట్ చేశారు. ఆదివారం సాయంత్రం నగరంలోని కంటోన్మెంట్, హుకుంపేట, కొత్తపేట, కలెక్టరేట్, ఇలా అన్ని ప్రాంతాల్లోనూ వైసిపి నాయకులను పోలీసులు సంప్రదించి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాల ఇళ్లకు వెళ్లారు. వారెవరూ బయటకు రాకుండా పోలీసులు కాపలా కాశారు. ● పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాం ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు విజయవాడ వెళ్లేందుకు ఆదివారం సాయంత్రం విజయనగరం రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. రాయగడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు అక్కడికి చేరుకోగా, పోలీసులు వచ్చిన అరెస్టు చేశారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు జ్యోతి, పుష్ప, భారతి సహా 18 మంది అంగన్వాడీలతోపాటు సిఐటియు నాయకులు కె.సాంబమూర్తిని అరెస్టు చేసి, వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వీరిని రాత్రంతా స్టేషన్‌లోనే ఉంచారు. ● జామిలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కనక మహాలక్ష్మిని, బాడంగిలో అంగన్వాడీ యూనియన్ నాయకులు రమణమ్మను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ● చీపురుపల్లిలో అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షులు బలగ నాగమణిని పోలీసులు గృహనిర్బంధానికి పాల్పడ్డారు.

అరెస్టులపై ఆగ్రహం

41 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడంతో చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిచ్చామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. తమ న్యాయమైన సమస్యలను సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి చెప్పుకోవడానికి వెళ్తున్న అంగన్వాడీలపై నిర్బంధాలకు పాల్పడటం, అరెస్టు చేయడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అక్రమ అరెస్టులు ఆపి తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బొబ్బిలి నుంచి లగేజి వ్యానులో వెళ్తున్న అంగన్వాడీలు

ఘటనా స్థలంలో సురేష్, రమేష్ మృతదేహాలు

ఒకే తల్లి కడుపున ఏడాది అటు ఇటుగా అన్నదమ్ములుగా పుట్టారు.. ఒకే దగ్గర పెరిగారు... ఒకే పాఠశాలలో చదువుకున్నారు.. ఒకే పరిశ్రమలో ఉద్యోగం చేస్తున్నారు... ఒకే వాహనంపై ప్రయాణిస్తూ, ఒకేచోట ఇద్దరూ తనువు చాలించారు. ట్రాక్టర్ రూపంలో వచ్చిన మృత్యువు కూడా ఆ బంధాన్ని విడదీయలేకపోయింది. తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఈ విషాదకర సంఘటన ఆదివారం తెల్లవారుజామున పూసపాటిరేగ మండలం పేరాపురం కూడలి వద్ద జాతీయ రహదారిపై చోటుచేసుకుంది.

మరణంలోనూ వీడని బంధం

● రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతి

● గొల్లపేటలో విషాదఛాయలు

కుమారుడి మృతదేహం వద్ద రోదిస్తున్న తండ్రి

ప్రజాశక్తి-పూసపాటిరేగ

పూసపాటిరేగ పంచాయతీ పరిధిలోని గొల్లపేటకు చెందిన నక్కాన సురేష్ కుమార్ (26), నక్కాన రమేష్ కుమార్ (24) అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్దనున్న హెటిరో పరిశ్రమలో కెమిస్ట్రీలుగా పనిచేస్తున్నారు. సంక్రాంతి పండుగకు స్వగ్రామైన గొల్లపేటలో తల్లిదండ్రుల దగ్గరికి వచ్చారు. పండగ అనంతరం శనివారం రాత్రి మండలంలోని ఎరుకొండలో ఉంటున్న అమ్మమ్మ గారి ఇంటికి తల్లిదండ్రులతో కలిసి వెళ్లారు. ఆదివారం విధులకు వెళ్లాలంటూ తెల్లవారుజామున లేచి అన్నదమ్ములిద్దరూ ఒకే బైకుపై వారి స్వగ్రామం పూసపాటిరేగ బయల్దేరారు. పేరాపురం వద్దకు వచ్చేసరికి జాతీయ రహదారి సర్వీస్ రోడ్లో ఎదురుగా శ్రీకాకుళం వైపు నుంచి ట్రాక్టర్ వచ్చి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరి తలలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. వారి వెనుకే కొంచెం దూరంలో వస్తున్న తండ్రి... ఇద్దరు కుమారులు రక్తపు మడుగులో విగత జీవులై రోడ్డు మీద పడి ఉండటాన్ని చూసి షాక్‌కు గురయ్యారు. స్వగ్రామానికి సమీపంలో ప్రమాదం జరగడంతో క్షణాల్లో వందలాదిమంది బంధువులు, స్నేహితులు అక్కడికి చేరుకొన్నారు. మృతదేహాలను చూసి కన్నీరు మున్నీరయ్యారు. రహదారి వెంబడి దట్టమైన పొగ మంచు కురవడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. తలకొరివి పెడతారనుకున్న కొడుకులు అర్థాంతరంగా తనువు చాలించటంతో ఆ తల్లిదండ్రులు రాము, ఆదిలక్ష్మి తీవ్రంగా రోదిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపారు.

తల్లిదండ్రులకు కడుపుకోత

సంక్రాంతికి వచ్చిన పెళ్లీడుకొచ్చిన కుమారులతో పండగ చేసుకుని తల్లిదండ్రులు ఉప్పొంగిపోయారు. రేపో మాపో పెళ్లి సంబంధాలు చూసి ఒక ఇంటి వారిని చేయాలనుకొని కలలుగన్నారు. ట్రాక్టర్ రూపంలో దూసుకొచ్చిన మృత్యువు వారి ఆశలను చిదిమేసింది. ఇద్దరు కుమారుల తోడబుట్టిన కుమార్తె అనుకోని పరిస్థితుల్లో ఏడాది క్రితం అర్థాంతరంగా తనువు చాలించింది. ఇప్పుడు ఇద్దరు కుమారులు ఒకేసారి మృతి చెందడంతో ఆ తల్లిదండ్రుల రోదన వర్ణనాతీతంగా మారింది. రెండేళ్లలోనే పుట్టిన ముగ్గురు పిల్లలు అర్థాంతరంగా తనువు చాలించడంతో ఆ తల్లిదండ్రులు రోదన చూసినవారు కన్నీరు పెడుతున్నారు.

జాతీయ రహదారిపై ఘటనా స్థలంలో గొల్లపేట గ్రామస్తులు

దట్టంగా కురుస్తున్న పొగమంచు

లెనిన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

లెనిన్ శతవర్ధంతి సభలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకరరావు


లెనిన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విశ్వమానవాళి విముక్తి కోసం కృషి చేసిన మహానేత లెనిన్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రెడ్డి శంకరరావు కోరారు. ఆదివారం లెనిన్ శతవర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శంకరరావు మాట్లాడుతూ దోపిడీ నుండి కార్మిక వర్గ విముక్తికి లెనిన్ ఆచరణలో పెట్టి, రష్యాలో సాధించిన విజయం నేడు ప్రపంచానికి స్ఫూర్తి అన్నారు. లెనిన్ చూపిన మార్గంలో పయనించాలని ప్రజా, కార్మిక సంఘాలను కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రమణమ్మ, ఎ.జగన్ మోహన్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు బి.రమణ తదితరులు పాల్గొన్నారు.

జనసేన వైపు..

బొత్స సోదరుడి చూపు

● టికెట్ ఇస్తే పార్టీలో చేరేందుకు యత్నం

● చేరితే చూద్దామంటున్న జనసేనాని

● నెల్లిమర్లలో రసవత్తర రాజకీయం

విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడు బొత్స లక్ష్మణరావు జనసేన వైపు చూస్తున్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు అవకాశం కల్పిస్తే ఆ పార్టీలో చేరేందుకు సిద్ధం అంటున్నారట. ఇదే విషయమై నియోజకవర్గంలోని పలువురు జనసేన నాయకులు పార్టీ అధిష్టానం దృష్టిలో పెట్టగా, పార్టీలో చేరాక ప్రకటిద్దామన్నట్టుగా సమాచారం. దీంతో నెల్లిమర్ల నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు రసవత్తరంగా మారుతున్నాయి.

బొత్స లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

టిడిపి, జనసేన పొత్తులో భాగంగా విజయనగరం జిల్లాలో నెల్లిమర్ల అసెంబ్లీ స్థానాన్ని జనసేన కోరుతున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో లక్ష్మణరావు జనసేనలో చేరేందుకు ఆలోచిస్తున్నట్టుగా సమాచారం. వివిధ వ్యాపారాల్లో ఉన్న లక్ష్మణరావు గత ఎన్నికల ముందు నుంచే రాజకీయాల్లోకి వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. సొంత అన్నయ్యలు సత్యనారాయణ, అప్పలనర్సయ్య చీపురుపల్లి, గజపతినగరంలో వైసిపి తరపున ఎమ్మెల్యేలుగా బరిలో దిగడం వల్ల అదే పార్టీ నుంచి మరో అసెంబ్లీ స్థానం నుంచి అవకాశం లేక మిన్నకుండిపోయారు. అప్పటి నుంచీ నెల్లిమర్ల నియోజకవర్గంలో తనకంటూ ఓ గ్రూపును ఏర్పాటు చేసుకున్నారు. కొన్ని పంచాయతీల్లోని నాయకులు లక్ష్మణరావు చెప్పిందే వేదం అన్నట్టుగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రభావం కనిపించింది. ప్రస్తుతం ఎన్నికల హడావుడి మొదలు కావడంతో నెల్లిమర్ల నుంచి ఎలాగైనా పోటీ చేయాలనే ఆసక్తితో లక్ష్మణరావు ఉన్నట్టు రాజకీయ పరిశీలకులు, ఆయన అనుయాయులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన జనసేన నాయకులు పది రోజుల క్రితం లక్ష్మణరావును కలిసి, పార్టీలోకి ఆహ్వానించినట్టు సమాచారం. దీంతో, తనకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని ప్రకటిస్తే జనసేనలోకి వచ్చేస్తానని బదులిచ్చారట. దీంతో, కొందరు నాయకులు జనసేన అధినేతను కలిసి విషయం చెప్పినట్టు ఆ పార్టీ నాయకుల నోట వినిపిస్తోంది. 'ముందు పార్టీలో చేరితే ఆ తరువాత టిక్కెట్ ప్రకటిద్దాం' అంటూ ఆ పార్టీ బదులిచ్చినట్టుగా చర్చ నడుస్తోంది. తన కుటుంబమంతా వైసిపితో కలిసి ఉందని, చేరాక టికెట్ నిరాకరిస్తే తాను ఇబ్బంది పడిపోతానని లక్ష్మణరావు చెప్పినట్టు సమాచారం. ఇప్పటికీ లక్ష్మణరావుకు, జనసేన పార్టీకి మధ్య చర్చలు నడుస్తున్నాయని తెలుస్తోంది. ఇదే జరిగితే ఇప్పటికే జనసేన నుంచి టికెట్ ఆశిస్తున్న లోకం మాధవి భవితవ్యమూ, ఆమె ఆలోచన ఎలా మలుపు తిరగబోతుందోనన్న చర్చ కూడా ముమ్మరంగానే సాగుతోంది. జనసేన తరపున లక్ష్మణరావు రంగంలోకి దిగే పరిస్థితి ఏర్పడితే ఇటు వైసిపి నుంచి, అటు టిడిపి నుంచి కూడా జనసేనలోకి వలసలు పెరిగే అవకాశం కూడా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. లోకం మాధవి బిసియేతర సామాజిక తరగతి కావడంతో జనసేన కూడా లక్ష్మణరావు రాకను స్వాగతిస్తున్నట్టు సమాచారం.

5 నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

మార్చి 1 నుంచి పబ్లిక్ పరీక్షలు ● 'ప్రజాశక్తి'తో ఆర్ఐఓ ఎం.ఆదినారాయణ ముఖాముఖి

'ఫిబ్రవరి ఐదో తేది నుంచి ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి ఒకటో తేది నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయి. అందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయి. విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేశాం. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నామ'ని ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ ఎం.ఆదినారాయణ వెల్లడించారు. ఈ వారం తనను కలిసిన 'ప్రజాశక్తి'కి ఆయన ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో ఇంటర్ పరీక్షల నిర్వహణపై వివరాలు తెలియజేశారు. ఆ ఇంటర్వ్యూ వివరాలు...

- ప్రజాశక్తి, విజయనగరం టౌన్



ఇంటర్ పరీక్షలు ఎప్పటి నుంచి ప్రారంభం కానున్నాయి.?

మార్చి ఒకటో తేది నుంచి ఇంటర్ థియరీ పరీక్షలు ప్రారంభమవుతాయి. అందుకనుగుణంగా ముందుగానే విద్యార్థులను సన్నద్ధం చేశాం. ఇప్పటికే సిలబస్ పూర్తయింది. విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేయడంలో భాగంగా పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నాం.

ఎన్ని కేంద్రాల్లో జరగనున్నాయి?

ఈ ఏడాది ఫిబ్రవరి ఐదో తేదీ నుంచి ప్రాక్టికల్ పరీక్షలు, మార్చి ఒకటో తేది నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ప్రాక్టికల్స్ 99 కేంద్రాల్లో, పబ్లిక్ పరీక్షలు 73 కేంద్రాల్లో నిర్వహిస్తున్నాం. పబ్లిక్ పరీక్షలకు ముందు ఫిబ్రవరి 2న మానవతా విలువలపై, 3న పర్యావరణంపై, 22న సమగ్ర శిక్ష ఒకేషనల్ ట్రేడ్ పరీక్ష ప్రతి విద్యార్థి రాయాల్సి ఉంది. ఈ పరీక్షలకు హాజరైన వారిని పబ్లిక్, ప్రాక్టికల్ పరీక్షలకు అనుమతిస్తారు.

గతేడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించేందుకు తీసుకున్న చర్యలేమిటి.?

ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బోధన చేస్తున్నాం. వారికి అర్థమయ్యే విధంగా పాఠ్యాంశ బోధన చేయించాం. పూర్తయిన పాఠ్యాంశంపై పరీక్ష పెట్టి సిద్ధం చేయిస్తున్నాం. ప్రతి నెలలో జరిగిన సిలబస్‌పై పరీక్షలు నిర్వహించి, ఏ ప్రశ్న ఏ పాఠ్యాంశం నుంచి వచ్చినా విద్యార్థి రాసేలా సిద్ధం చేశాం. గతేడాది ఫలితాలు ఆశించిన స్థాయిలో రాకపోవడంతో ఈసారి ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా చర్యలు తీసుకున్నాం. దీనివల్ల మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

ఈ ఏడాది ఎంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు.?

ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొదటి ఏడాదిలో 20,630 మంది, రెండో ఏడాది రెగ్యులర్ విద్యార్థులు 18,910 మంది, ప్రయివేటు విద్యార్థులు 7193 మంది పరీక్షలకు హాజరు కానున్నారు.

ప్రాక్టికల్, థియరీ పరీక్షలు ఏ సమయాల్లో జరగనున్నాయి.?

ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి ఐదో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. జనరల్ సబ్జెక్టులకు ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ప్రాక్టికల్స్ జరగనున్నాయి. ప్రతిరోజూ ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహిస్తున్నాం. పబ్లిక్ పరీక్షలు మార్చి ఒకటో తేదీ నుంచి 20 తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు జరగనున్నాయి.

సమస్యాత్మక కేంద్రాలు ఏమైనా ఉన్నాయా.?

సమస్యాత్మక కేంద్రాలను గుర్తించలేదు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. ఎటువంటి ఇబ్బందులూ లేకుండా సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంది.

శివాజీ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

భావసార్ క్షత్రియ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిటీ బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ కాంస్య విగ్రహాన్ని ఆదివారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆవిష్కరించారు. సంఘం స్తూపాన్ని ప్రారంభించి, పతాకాన్ని ఎగరవేశారు. తొలుత అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో కోలగట్ల మాట్లాడుతూ అలుపెరుగని మరాఠా పోరాటయోధుడిగా శివాజీ ఖ్యాతి గడించారని కొనియాడారు. శివాజీ విగ్రహ ఏర్పాటు జిల్లా కేంద్రానికే మంచి గుర్తింపునిస్తుందన్నారు. ప్రధాన జంక్షన్లను అభివృద్ధి చేస్తూ విగ్రహాలను నెలకొల్పుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చు లయా యాదవ్, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, భావసార్ క్షత్రియ అసోసియేషన్ అధ్యక్షులు గోజే శ్రీనివాస్, టి.ఈశ్వరరావు, జడే తులసిరావు, హరీష్ కుమార్, పి.సత్యరాజ్, డాక్టర్ సుమన్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న కోలగట్ల, మజ్జి శ్రీనివాసరావు

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు నీలిమ

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పట్టణానికి చెందిన బత్తుల నీలిమ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైందని కోచ్ అల్లి తాతబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతేడాది నవంబర్ 4,5,6 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన అండర్ 19 స్కూల్ గేమ్స్ కబడ్డీ పోటీలలో విజయనగరం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించి జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు నీలిమ ఎంపికైందన్నారు. ఈ నెల 24 నుంచి 27వ తేదీ వరకు కర్ణాటక రాష్ట్రంలోని మండ్యా ప్రాంతంలో నిర్వహించే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో మన రాష్ట్రం తరఫున నీలిమ పాల్గొని ఆడుతుందని ఆయన తెలిపారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన క్రీడాకారిణి నీలిమను స్థానిక సంస్థ ఎమ్మెల్యే ఇందుకూరి రఘురాజు ఆదివారం తన నివాసంలో అభినందించారు. జాతీయస్థాయిలో కూడా రాణించాలన్నారు. నీలిమ ఎంపిక పట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.వి. కృష్ణమూర్తి, సిబ్బంది అభినందనలు తెలిపారు.

రోటరీ క్లబ్‌కు పురస్కారాలు

ప్రజాశక్తి- బొబ్బిలి

అంతర్జాతీయ రోటరీ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ పాల్ హారిస్ పేరుమీద రోటేరియన్స్ సేవలను గుర్తిస్తూ ఇచ్చే ప్రతిష్ఠాత్మక డాక్టర్ పాల్ హారిస్ పురస్కారాన్ని బొబ్బిలి రోటరీ క్లబ్ సభ్యులు అందుకున్నారు. ఆదివారం విజయవాడలో అంగరంగ వైభవంగా రోటరీ డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి అంతర్జాతీయ రోటరీ సంస్థ అధ్యక్ష ప్రతినిధిగా హాజరైన పిడిజి సురేష్ హరి, డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావులు చేతుల మీదుగా చంద్ర కిషోర్, టిఎన్ఎస్ కార్తిక్, గెంబలి శ్రీనివాసరావు, సింద్రీ శ్రీనివాసరావులకు రోటరీ డిస్ట్రిక్ట్ 3020 కాన్ఫరెన్స్‌లో పాల్ హారిస్ పురస్కారాలను ప్రదానం చేసినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసి రాజు తెలియజేశారు.

లెనిన్ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి- బొబ్బిలి

ప్రపంచ ప్రథమ సోషలిస్టు రాజ్య నిర్మాత, మార్క్సిస్టు మహా ఉపాధ్యాయుడు ఐవి లెనిన్ ఆశయ సాధనకు కృషి చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం లెనిన్ శత వర్ధంతి నిర్వహించారు. లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోషలిస్టు స్థాపనకు లెనిన్ చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదన్నారు. లెనిన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, దళిత హక్కుల పోరాట సమితి బొబ్బిలి నియోజకవర్గం కార్యదర్శి బొద్దాన శ్రీనివాస్, పలువురు పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ఆసరాపై అవగాహన

ప్రజాశక్తి- శృంగవరపుకోట

ఈనెల 23వ తేదీన వైఎస్ఆర్ ఆసరా 4వ విడత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో వైకెపి ఏసి ఆదియ్య పరివేక్షణలో ఫ్రీ లాంచ్ కార్యక్రమాల ద్వారా మహిళా సంఘాలకు ఆసరా పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వైకెపి ఎపిఎం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా ఆసరా ఇప్పటికే మూడు విడతలు పంపిణీ చేశామని నాలుగో విడత ఆసరాపై అవగాహన కల్పించేందుకు ఆదివారం గ్రామ సంఘం సమావేశం నిర్వహించామని చెప్పారు. ప్రతి సంఘంలో ఉన్న మహిళకు తన వ్యక్తి గత ఖాతాకు ఆసరా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. ఈ అవగాహన సదస్సులో వెల్ఫేర్ అసిస్టెంట్లు, సీసీలు మూర్తి, అప్పలనాయుడు, రామన్న, ఎర్రి నాయుడు, విఓఎలు పాల్గొన్నారు.

22 నుంచి నేత్ర వైద్య శిబిరాలు

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని సంకిలి, దేవుదల, మజ్జి రాముడు పేట గ్రామాల్లో సంకిలి ఇఐడి ప్యారి ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో నేటి నుంచి నిర్వహించనున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి తరలి రావాలని సంస్థ హెచ్ఆర్ హెడ్ అండ్ మేనేజర్ మురళీకృష్ణ ఆదివారం తెలిపారు.. ఈనెల 22న సంకిలి ఉన్నత పాఠశాలలో, 23న దేవుదలలో, 24న మజ్జి రాముడు పేటలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని అనుభవిజ్ఞులైన ఆఫ్తాలామిక్ వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కంటి రోగులు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు.

పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ మంత్రి కోండ్రు మురళీ

టిడిపిలోకి 300 కుటుంబాలు

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని కొండవలస, లక్ష్మీపురం గ్రామంలోని ఆదివారం వైసిపి నుంచి టిడిపిలోకి భారీ చేరికలు జరిగాయి. మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కోండ్రు మురళీమోహన్ సమక్షంలో టిడిపి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కొండవలస గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తుమ్మి పద్మావతి తన వర్గీయులతోపాటు 100 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. లక్ష్మీపురం గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు, మాజీ ఎంపిటిసి కెంబూరు అప్పలనాయుడు, వైసిపి నాయకులు కర్నేన రమాదేవి, కర్నేన రామినాయుడు, శంకరరావుతో పాటు తన వర్గీయులు 200 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా కోండ్రు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం గాడి తప్పిందన్నారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి పై దృష్టి సారించకుండా ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, దాడులూ, అడ్డగోలుగా భూముల ఆక్రమణలతో జగన్ మోహన్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ఓటమి భయంతోనే ఎమ్మెల్యేలను బదిలీ చేసి కొత్త ముఖాలను ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లచ్చుభుక్త ధనలక్ష్మి, కృష్ణమూర్తి, భాస్కరరావు, తుమ్మి సింహాచలం, బెవర చంద్రరావు, తుమ్మి రమణ, చల్లా భుజంగరావు, శశిభూషణం తదితరులు పాల్గొన్నారు.

53 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి- బొండపల్లి

మండలంలోని ముద్దూరులో అక్రమంగా ఉన్న 53 మద్యం సీసాలను ఆదివారం సాయంత్రం ఎస్ఐ లక్ష్మణరావు ఆధ్వర్యంలో దాడులు చేసి పట్టుకున్నారు. అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను ఓ వ్యక్తి నుండి స్వాదీనం చేసుకొని అతన్ని అదుపులోనికి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీసాపై అధనపు వసూళ్లు

- బాటిల్‌కు రూ. 20 నుంచి 30 వరకూ దోపిడీ
- ప్రభుత్వ వైన్‌షాపు టు బెల్ట్ షాపునకు తరలింపు
- ప్రతి గ్రామంలోనూ విచ్చలవిడిగా మద్యం విక్రయాలు
- పల్లెల్లో లోపిస్తున్న శాంతిభద్రతలు

అధికారంలోకి వచ్చిన తరువాత దశల వారీగా మద్యం నియంత్రణ చేపడతామని చెప్పిన సిఎం హామీలు గాల్లో కలిసిపోయాయి. పైగా ప్రభుత్వమే ఎప్పుడూ లేని విధంగా మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయించడం ప్రారంభించింది. ధరలను కూడా విపరీతంగా పెంచి సొమ్ము చేసుకుంటుంది. ప్రభుత్వం మద్యం షాపులను పెట్టింది కాబట్టి గ్రామాల్లో అప్పటి వరకూ నడుస్తున్న బెల్టుషాపులను తీసివేయాలని ప్రచారం చేసింది. ఆ దిశగా మాత్రం క్షేత్ర స్థాయిలో పని జరగలేదు. ప్రభుత్వం కూడా చూసీ చూడనట్లు వ్యవహరించడం, గ్రామాల్లో నడుపుతున్న బెల్టుషాపుల నుంచి పోలీసు, రెవెన్యూ శాఖలకు పెద్ద మొత్తంలో మామూళ్లు రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో బెల్టుషాపుల సంఖ్య పెరిగిపోయింది. దర్జాగా ప్రభుత్వ వైన్‌షాపు నుంచి బెల్టు షాపు నిర్వాహకుడు వేలాది సరుకు గ్రామంలోకి పట్టుకెళ్లి అధనపు ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. బెల్టు షాపులకు సరుకు ఇచ్చినందుకు ప్రభుత్వ వైన్ షాపులు కూడా వారి వద్ద నుంచి అధనంగా వసూలు చేస్తున్నారు. వాస్తవ ధర మీద ప్రభుత్వ వైన్ షాపు నిర్వాహకులు బెల్టు షాపు నిర్వాహకుని వద్ద సీసాకు రూ. 20 వసూలు చేస్తున్నారు. అదే సీసాను బెల్టు షాపు నిర్వాహకుడు మందు బాబు నుంచి అదనంగా రూ. 50 వసూలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా ఇద్దరూ కలిసి మందుబాబులపై పడి దోచుకుంటున్నట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ప్రజాశక్తి- రేగిడి

మండలంలోని ఉంగరాడమెట్ట, వండాన పేట, ఉణుకూరు గ్రామాల్లో ప్రభుత్వ మద్యం దుకాణాలున్నాయి. వీటి నుంచి గ్రామ స్థాయి బెల్టు షాపులకు మద్యం తరలించి అక్రమ నిల్వలు ఉంచడంతో గ్రామాల్లో శాంతి భద్రత లోపిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో పాన్ షాప్ నుండి టిఫిన్ దుకాణం వరకు ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే దర్శనమిస్తున్నాయి. తాగునీరు లేని గ్రామాలు ఉన్నాయే తప్ప, మద్యం లేని గ్రామాలు మండలంలో లేవంటే అతిశయోక్తి కాదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ వైన్స్ దుకాణం నుండి ఒక వ్యక్తికి ఒకటి నుంచి మూడు మద్యం బాటిళ్లు అమ్మకానికి అనుమతులున్నాయి. కానీ బెల్టుషాపు నిర్వాహకులు దర్జాగా ప్రభుత్వ మద్యం దుకాణానికి వచ్చి తనకు కావాల్సిన సరుకును అదనంగా సీసాపై రూ.20 చెల్లించి ఆటోలో తరలించుకుపోతున్నారు. మండలంలోని 39 గ్రామ పంచాయతీలు 51 రెవెన్యూ గ్రామాలతో పాటు మరో 15 హేబిటేషన్ గ్రామాలున్నాయి. ఈ 66 గ్రామాల్లోనూ బెల్ట్ షాపులను నడుపుతున్నారంటే వ్యాపారం ఎంత లాభదాయకంగా ఉందో ఇట్టే అర్థమైపోతోంది.

ఇటీవల సోమరాజుపేటలో పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు

సీసాపై రూ.50 అధనంగా వసూలు

ఉంగరాడమెట్ట, వండాన పేట, ఉణుకూరు గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ వైన్స్ దుకాణాల నుండి విచ్చలవిడిగా గ్రామాల్లో ఉన్న బెల్టుషాపులకు మద్యం బాటిల్స్‌ను అక్రమంగా తరలిస్తున్నారు. ఈ మూడు ప్రభుత్వ వైన్స్ దుకాణాల నుండి ఎమ్మార్పీ కంటే అదనంగా ఒక్కొక్క బాటిల్‌కు రూ.20 నుంచి 30 రూపాయలు చెల్లించి బెల్టు షాపులు నిర్వాహకులు విక్రయిస్తున్నారు. వారు బెల్టు షాపులు ద్వారా గ్రామాల్లో మరో రూ. 50 అదనంగా తీసుకుని మందు బాబుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు, బెల్టు షాపుల నిర్వాహకుల మధ్య ఉన్న ముందస్తు ఒప్పందం వల్ల వందల సంఖ్యలో బాటిళ్లు అక్రమంగా గ్రామాలకు తరలిపోతున్నాయి.

విచ్చలవిడిగా తరలింపు

గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ చేపట్టినప్పటికీ రాజాం ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఐబి) అధికారులు పట్టించుకోని పాపాన పోలేదు. పండగ సమయంలో ఒకటి రెండు చోట్ల తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక పోలీసులు సైతం పట్టించుకోవడం లేదన్న వాదన గట్టిగానే వినిపిస్తుంది.

తునివాడలో బెల్టుషాపు వద్ద పడి ఉన్న మద్యం సీసాలు

గ్రామాల్లో అనధికార బార్లు

చాలా గ్రామాల్లో అనధికారంగానే బార్లు నిర్వహిస్తున్నారు. చాలా మంది బెల్టుషాపును బార్‌గా మార్చి విక్రయాలు చేస్తున్నారు. విచ్చలవిడి బెల్ట్ షాపుల నిర్వహణ కారణంగా శాంతి భద్రత లోపించడంతో ప్రజల్లో అశాంతి నెలకొందని గ్రామంలో మద్యం కావాల్సినంత లభ్యకావడంతో యువకులు పెద్ద ఎత్తున చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్వాహకులకు నాయకుల అండ

ఇటీవల స్థానిక ఎస్ఐ ఈ శ్రీనివాసరావు బెల్ట్ షాపులపై దాడులు జరపడంతో గ్రామాల్లో ఏ స్థాయిలో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయో తేటతెల్లమైంది. ఒక్కొక్కరి నుంచి వందల సంఖ్యలో మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని కేసులు కడుతున్నారు. అయినా ప్రభుత్వం వైన్స్ దుకాణాల నుంచి వేల సంఖ్యలో మద్యం బాటిళ్లు బెల్టు షాపులకు తరలించడం పట్ల అధికార పార్టీ అండదండలు ఉన్నట్లు ఆయా గ్రామాల ప్రజలే చెబుతున్నారు. ఇప్పటికైనా ఎస్ఐబి అధికారులు కళ్ళు తెరిచి గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహణ లేకుండా అరికట్టే విధంగా, ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

41వ రోజుకు అంగన్వాడీల సమ్మె

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం కలెక్టరేట్ వద్ద ఆదివారం అంగన్వాడీల 41వ రోజు సమ్మె కొనసాగింది. సమ్మె శిబిరంలో అంగన్వాడీలు వంగి జగనన్నకు నమస్కరిస్తూ మా మొర ఆలకించండని విజ్ఞప్తి చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు బి. పైడిరాజు, ప్రాజెక్ట్ నాయకులు ప్రభ మాట్లాడుతూ తమ పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం సరికాదన్నారు. 41 రోజులుగా రాజ్యాంగబద్ధంగా సమ్మె చేస్తున్నామని, ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించి వర్కర్లను భయభ్రాంతులకు గురి

విజయనగరం: వంగి దండాలతో నిరసన తెలుపుతున్న కార్యకర్తలు

చేస్తుందని, బలవంతంగా సెంటర్లను తెరిపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు, ఐద్వా నాయకులు శంకర్రావు, జగన్మోహన్, రమణ, రమణమ్మ, యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే విజయ గౌరి, నాయకులు రాధా భవాని, పార్వతి, సుశీల, మాధవీలత సంఘీభావం ప్రకటించారు.

కొత్తవలస: తమ సమస్యలు పరిష్కరించేంతవరకు ధర్నా కొనసాగుతాదని అంగన్వాడీలు ముక్తకంఠంతో తెలిపారు. ఈ ధర్నాలో ప్రాజెక్టు అధ్యక్షురాలు కాకర తులసి, శంకరావతి, సిఐటియు నాయకులు గాడి అప్పారావు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట గల సమ్మె శిబిరం నుండి అంగన్వాడీలు దేవి కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం దేవి కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ అంగన్వాడీలను జగన్మోహన్ రెడ్డి నడిరోడ్డున పడేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మెకు ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఎం హర్ష, ఆశా వర్కర్స్ యూనియన్ లీడర్ విమల అంగన్వాడీల ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు.

గజపతినగరం: 41వ సంఖ్య రూపంలో నిరసన తెలుపుతున్నకార్యకర్తలు

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్స్ డి శ్యామల, డి జయలక్ష్మి, విమాణిక్యం, కే.సుశీల, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి టి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం: 41వ రోజు అంగన్వాడి సమ్మె సందర్భంగా 41 అంకె మాదిరిగా అంగన్వాడీలు కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే జీతం పెంచాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వి. లక్ష్మి, ప్రాజెక్టు నాయకులు సుభాషిని, సెక్టార్ లీడర్లు రమణమ్మ, వాణి, పద్మ, సన్యాసమ్మ, నరసమ్మ, నాగమణి, ధమయంతి పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి- బొబ్బిలి

ఏప్రిల్ నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సమర శంఖం మోగించే కార్యక్రమానికి సిఎం జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర నుంచే శ్రీకారం చుట్టనున్నారని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు. ఆదివారం ఉదయం ఆయన బొబ్బిలి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో భీమిలిలో జరగనున్న బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సోషల్ మీడియా మిత్రులు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, నాలుగు మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, వైసిపి మండల అధ్యక్షులు,

కొత్తవలస: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జెసిఎస్ కన్వీనర్లు, పాల్గొన్నారు.

కొత్తవలస: ఈ నెల 27 శనివారం భీమిలిలో జరగబోయే ఉత్తరాంధ్ర రీజియన్ పార్టీ క్యాడర్ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. రాబోయే ఎన్నికల కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వైసిపి శ్రేణులను సమాయత్తం చేసేందుకు ఈ నెల 27న భీమిలిలో జరగబోయే సీఎం క్యాడర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో డిసిసిబి ఛైర్మన్ వెచలపు చినరామునాయుడు, జెడ్పిటిసిలు తుర్పాటి వరలక్ష్మి, గోర్లె సరయు, సేనాపతి అప్పారావు, ఎంపిపి గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బొండపల్లి: రానున్న ఎన్నికల యుద్దానికి సిద్ధంకావాలంటూ వైసిపి శ్రేణులకు ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని గొట్లాం సత్య ఫంక్షణ హాల్‌లో మండల వైసిపి విస్తృత స్థాయి సమావేశం వైసిపి మండల అధ్యక్షులు బొద్దల చిన్నం నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొత్స మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం జగనన్న అన్ని వర్గాలవారికి సంక్షేమ పతకాలను అందించారన్నారు. ఈ నెల 27న భీమిలిలో నిర్వహించనున్న సభకు ప్రతి ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపిని దళితులు నమ్మే స్థితి లేదు : టిడిపి

ప్రజాశక్తి - నెల్లిమర్ల

వైసిపిని దళితులు నమ్మే స్థితిలో లేరని టిడిపి పార్లమెంట్ మహిళా అధ్యక్షులు, మాజీ ఎంపిపి సువ్వాడ వనజాక్షి అన్నారు. ఆదివారం ఆమె దళిత మహిళలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత సిఎం జగన్‌మోహన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహం నెలకొల్పినంత మాత్రాన దళితులు నమ్మే స్థితిలో లేరన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి 2018లో కోడి కత్తి డ్రామా ఆడి 2019 ఎన్నికలలో లబ్ధి పొందారని ఎద్దేవా చేశారు. కోడి కత్తి శ్రీనును బలి పశువు చేసి గత 5 సంవత్సరాలుగా జైల్లో పెట్టి మీరు కోర్టుకు హాజరవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారని చెప్పారు. ఎంతోమంది దళితులను జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పొట్టను పెట్టుకున్న సంగతి రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరన్నారు. మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్, రాజమండ్రిలో దళితులైన వరప్రసాదు, జడ్జి రామకృష్ణ, తహశీల్దార్ వనితను, ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమందిని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందన్నారు. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి,



సమావేశంలో మాట్లాడుతున్న వనజాక్షి

వైసిపి ప్రభుత్వం దళిత సమాజానికి ముందుగా క్షమాపణ చెప్పి జైల్లో మగ్గుతున్న కోడి కత్తి శ్రీనును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహాలకు అయిన ఖర్చును దళితుల అభివృద్ధికి వినియోగిస్తే బాగుండేదని హితవు పలికారు. ఈ సమావేశంలో విజయనగరం పార్లమెంట్ మహిళ అధికార ప్రతినిధి కింతాడ కళావతి, మండల మహిళ అధ్యక్షులు యడ్ల లక్ష్మి, నగర పంచాయతీ దళిత నాయకులు పొడుగు కృష్ణవేణి, గౌరమ్మ పాల్గొన్నారు.

అభ్యర్థులకు డిప్యూటీ కలెక్టర్ క్లాస్

ప్రజాశక్తి- శృంగవరపుకోట

పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డిప్యూటీ కలెక్టర్ వేదుల వెంకట సన్యాసిశర్మ గ్రూప్-1, గ్రూప్-2 ఇతర పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న అభ్యర్థులకు ఆదివారం అవగాహన తరగతు లను నిర్వహించారని శాఖ గ్రంథాలయాధికారి దామోదర శ్రీధర్ తెలిపారు. ఈ తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. డిప్యూటీ కలెక్టర్ సన్యాసిశర్మకు పాఠకులు కృతజ్ఞతలు తెలిపిన ట్లు గ్రంథాలయ నిర్వాహకులు తెలిపారు.

దెంకాడ: స్థానిక శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదువంటే మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి 12 మంది హాజరయ్యారని వారికి నచ్చిన కథల పుస్తకాలను చదివించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంచి ప్రతి ఆదివారం తప్పనిసరిగా చదువంటే మాకు ఇష్టం కార్యక్రమానికి హాజరు కావాలని కోరామన్నారు.

వైసిపి ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి- పూసపాటిరేగ

వైసిపి ప్రభుత్వం ఇంటికెళ్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నెల్లిమర్ల నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని పూసపాటిపాలెంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఐదేళ్లలో ఆదాయం పెరగలేదని, ఉద్యోగాలు రాలేదని వైసిపి ప్రభుత్వం వచ్చాక ధరలు బాదుడే బాదుడని గుర్తు చేశారు. సంక్రాంతి కానుక, క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా ఏమయ్యాయని ప్రశ్నించారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు నాణ్యమైన మద్యం సరఫరా చేశామని వైసిపి ప్రభుత్వం వచ్చాక నాసిరకం మద్యం వచ్చిందని జగన్ మందుబాబులను కూడా మోసం చేశారని ఎద్దేవా చేశారు. మద్య నిషేధం చేశాకే ఓటు అడుగుతానని జగన్ చెప్పారని గుర్తు చేశారు. ఈ సమావేశంలో డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖర్ రావు, భోగాపురం టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రౌతు సోమినాయుడు, క్లస్టర్ ఇంఛార్జిలు అట్టాడ శ్రీధర్, దాసరి అప్పలస్వామి, పిడుగు తోటరావు, టిడిపి సీనియర్ నాయకులు కోరాడ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ రైలు ప్రయాణం

ప్రజాశక్తి-బొబ్బిలి

రైలు ప్రయాణమంటే జనం బెంబేలెత్తిపోతున్నారు. గుంటూరు, సమత ఎక్స్‌ప్రెస్ రైళ్లను రైల్వేశాఖ రద్దు చేయడంతో విశాఖ-రాయపూర్ పాసింజర్, నాగావళి ఎక్స్ ప్రెస్ రైళ్లకు రద్దీ పెరిగింది. సంక్రాంతి పండుగకు వలస వెళ్లే కార్మికులు, ఇతర ప్రాంతాల్లో ఉద్యోగం చేస్తున్న వారంతా తిరుగు ప్రయాణం ప్రారంభించడంతో రైల్వే స్టేషన్, ఆర్‌టిసి కాంప్లెక్స్ ప్రయాణికులతో కిటకిటలాడింది. నాగావళి, రాయపూర్-విశాఖ పాసింజర్ రైళ్లకు వెళ్లేందుకు వేలాది సంఖ్యలో ప్రయాణికులు చేరుకున్నారు. బొబ్బిలి వచ్చే సరికి రైళ్లు కిక్కిరిసి ఉండడంతో రైళ్లు ఎక్కేందుకు నానా అవస్థలు పడ్డారు. లగేజీ, చిన్నపిల్లలతో రైలు ఎక్కేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు

రైలు కోసం ప్లాట్‌ఫాం వద్ద వేచి చూస్తున్న ప్రయాణికులు

పడ్డారు. రైలు ఎక్కలేక కొంతమంది ప్రయాణికులు వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెరుగుతున్న రద్దీకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

BOBBILI MUNICIPALITY
e.PROCUREMENT TENDER NOTICE

Roc.No.384/2022/E1, **Dt.20.01.2024**

Sl.No.	Nit No.	No. of works	Estimated cost
1	15/2023-24/DyEE/1-22,dt.20.01.2024	22	Rs. 143.82 Lakhs

Bid Document Downloading Start Date : 22.01.2024 at 11.00 AM
Bid Document Downloading End Date : 29.01.2024 at 11.00 AM
Last Date & Time for receipt of Bids : 29.01.2024 at 03.00 PM
Technical Bid opening Date : 29.01.2024 at 04.00 PM

Note: Other details please read e.procurement market plan
https://tender apeprocurement.gov.in

Commissioner,
Bobbili Municipality

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P.13/2023

Between:-
Althi Gouri Naidu, S/o Appanna, aged about 34 years, Hindu, Residing at D.No.5-22, Sivaram Village, Garividi Mandal, Vizianagaram District.
...PETITIONER

And:
Bagu Suri and 17 others.
.....RESPONDENTS

NOTICE TO RESPONDENT No.1 TO RESPONDENT No.18
Hearing date: 30-01-2024.

1. Bagu Suri S/o Dalayya, Resident of Sivaram Village in Garividi, Merakamudidam, Vizianagaram District. Mobile or E Mail ID not available.
2 Reddi Rama Murthy S/o Appanna, Residing in Door No 5-32, Sivaram Village Garividi Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID.
3. Amballa Appala Raju S/o Ramamurthy, s/o Appanna, Residing in Door No 3-22, Venkatapuram Village, Laveru Mandalam, Srikakulam District. No mobile or E Mail ID.
4. Gavidi Simhachalam S/o Appanna, R/o Mandapeta village, East Godavari District.
5. Andhavarapu Jagadeesh S/o late Raju, Business, Residing in Door No 3-44, Sivaram Village,Garividi Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID
6. Borra Srinu S/o Acchi Raju, S/o Appanna, Residing at Door No 6-12, Sivaram Village Garividi Mandalam. Vizianagaram District. No mobile or E Mail ID.
7. Gavidi LaxmanaRao S/o not know s/o Appanna, Residing in Door No 2-32, Nagampeta Village, Chipurupalli Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID.
8. Sanapathi Satyam S/o not known, Residing in Door No 2-34, Purreyavalasa Village, Chipurupalli Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID.
9. Bagu Surappadu S/o Dalayya, Resident of Sivaram Village, Garividi, Merakamudidam, Vizianagaram District. Mobile or E Mail ID not available.
10.Penumajji ManmadhaRao S/o not known, Door No 5-34, Resident of G.Agraharam Village, Chipurupali Mandalam, Vizianagaram District. Mobile or E Mail ID not available.
11. G.Srirama murthy S/o not known, Door No 21-24, residing at Amjaneya puram, Chipurupalli Mandalam, Vizianagaram District. Mobile or E Mail ID not available.
12.BaratamSankarRao S/o not known, Door No 11-23, RadhaMadhava Function Hall Road, Chipurupalli Town and Mandalam, Vizianagaram District. Mobile or E Mail ID not available.
13.Gorle Ramesh S/o not known, Door No 3-2. Yenuguvalasa Village, Garividi Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID.
14.Vempali Arun Kumar S/o late Srinu, Laveru Road, Door No 11-22, Chipurupalli Town and Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID.
15.Nallamilli Satyanarayana Redddy S/o not known, Laveru Road, Door No 11-22, Chipurupalli Town and Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID.
16.Idadasari Appala Nudu S/o not knom. Door No 3-4, resident of Kotthakarra village, Merakamudidam Mandalam, Vizianagaram District
17. Yelakala Prasad S/o not known, Door No 4-54, business, resident of Avagudem Village, Garividi Mandalam, Vizianagaram District
18.Gangupalli Ramana S/o not known, Karakam Village, Chipurupalli Mandalam, Vizianagaram District. No mobile or E Mail ID

ఇందు మూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికి తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా, గరివిడి మండలము, శివరాం గ్రామము డోర్ నెంబర్ 5-22 కాపురస్తులు అల్తి అప్పన్న గారి కుమారుడు గౌరినాయుడు గారు తనకున్న అప్పులు చెల్లించలేని శక్తిలేదని తీర్పు చేయుమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించుమని శ్రీ ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No.13/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 30-01-2024వ ఉదయం గం॥ 10-30 ని॥**పైన తెలిపిన కోర్టులో హాజరుకావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించబడుగునని ఈ పత్రిక ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

LENKA NAGA RAJU,
G. SRINI VASA RAO,
ADVOCATES,
CHEEPURUPALLI,
VIZIANAGARAM.
Mobile No. 7386097950.